పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను ప్రాధాన్యతగా గుర్తించాలని మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో యూనిసెఫ్ గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. మెప్మా గోపి, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, మహేశ్వర్, యూనిసెఫ్ మేనేజర్ సుకన్య పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న అసిస్టెంట్ కమిషనర్

బాలల సృజనకు ప్రయోగ వేదిక

- 30వ జాతీయ సైన్సు కాంగ్రెస్‌కు సన్నాహాలు
- మార్గదర్శకాలు విడుదల
- ఏర్పాట్లలో అధికారులు

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

బాలల్లో సృజనాత్మకత, విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచేందుకు ఉద్దేశించిన 30వ జాతీయ సైన్సు కాంగ్రెస్‌కు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు దీన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు జిల్లాలో దీన్ని 17వ తేదీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

బాలబాలికల్లో సృజనాత్మకత, విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచేందుకు నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్, రాష్ట్ర శాస్త్రసాంకేతిక మండలి సంయుక్తంగా జాతీయ బాలల సైన్సుకాంగ్రెస్‌ను ప్రతి ఏటా నిర్వహిస్తున్నాయి. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో నమూనాల ప్రదర్శనలు నిర్వహించి, వీటిల్లో బహుమతులు ప్రదానం చేస్తారు. సమస్యలకు శాస్త్రీయ పరిష్కారానికి కృషి చేయడం, సమాజానికి ప్రయోజనం చేకూర్చే ఆవిష్కరణలకు ఈవేదిక ఉపయోగపడుతుంది. కోవిడ్ కారణంగా రెండేళ్లు ఆన్‌లైన్‌లో వీటిని నిర్వహించారు. ఇప్పుడు ప్రత్యక్షంగా నిర్వహించనున్నారు. ఇదివరకు దీన్ని తిరుపతిలో మాత్రమే నిర్వహించేవారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా కేంద్రం వేదికగా ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. 17వతేదీ స్థానిక విజ్ఞానదీప్తి స్కూల్‌లో ఏర్పాటు చేయనున్నారు. జిల్లావ్యాప్తంగా 200కు పైగా ప్రదర్శనలు ఇందులో ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలుస్తోంది.

పక్షులు చనిపోవడానికి గల కారణాలను అన్వేషిస్తున్న విద్యార్థులు

ఉత్తమ ప్రాజెక్టులు ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపుతారు. అక్కడి నుంచి జాతీయ స్థాయికి పంపుతారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రదర్శనలకు రూ.5వేలు, జాతీయస్థాయికి ఎంపికైన వాటికి రూ.3వేలు ఇస్తారు. డిగ్రీ కళాశాల లెక్చరర్లు, నిపుణులు వీరిని ఎంపిక చేస్తారు.

అర్హులు ఎవరు..?

ఈ సైన్సు కాంగ్రెస్‌లో పాల్గొనేందుకు అర్హులను కూడా మార్గదర్శకాల్లో స్పష్టంగా తెలిపారు. ఇద్దరు బాలప్రతినిధులతో కూడిన బృందాలు ఇచ్చిన అంశంపై ప్రాజెక్టులు చేయాలి. 10 నుంచి 17ఏళ్ల లోపు విద్యార్థులు పాల్గొనొచ్చు. బడి మానేసిన వారు కూడా ప్రాజెక్టు చేపట్టొచ్చు. 10 నుంచి 14 ఏళ్ల వారు జూనియర్లుగా 15 నుంచి 17ఏళ్ల వారు సీనియర్లుగా పరిగణలోకి తీసుకుంటారు. ఇన్‌స్పైర్‌లాగా కాకుండా జీతీయ సైన్సు కాంగ్రెస్ పోటీల్లో పరిశోధన అంశానికి సంబంధించి ఫోటోలు, మ్యాప్‌లు, ప్రయోగ వివరాలు సిద్ధం చేయాల్సి ఉంటుంది. వంద మార్కులకు పోటీ ఉంటుంది. సరికొత్త ఆలోచనకు మరో 100 మార్కులుంటాయి. క్షేత్ర పరిశీలన, సమాచార సేకరణ, సర్వేపద్ధతులు, విశ్లేషణ సామర్థ్యం సృజనకు పదును పెట్టడం ద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలకు విద్యార్థులు పరిష్కారం కనుక్కొంటారు.

నాణ్యత పెరుగుతుంది..

జిల్లా నుంచి విద్యార్థులు చేస్తున్న ప్రాజెక్టుల నాణ్యత బాగుటుంది. ఉపాధ్యాయుల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే పర్యావరణ సమస్యలపై మంచి ప్రాజెక్టులు రూపొందించొచ్చు. ఈసంవత్సరం ఎక్కువ ప్రాజెక్టులు వస్తాయని ఆశిస్తున్నాం.

- మోహన్‌రామ్, ఎపి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన మండలి కో-ఆర్డినేటర్

గుర్తింపు లభిస్తుంది

- విజయేంద్రరావు, డిఇఓ

బాలల సైన్సు కాంగ్రెస్‌లో ప్రదర్శించే ప్రాజెక్టులను తయారు చేయడంలో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు సమాజంలో గుర్తింపు లభిస్తుంది. విద్యార్థి దశ నుంచే పరిశోధనలపై దృష్టి సారిస్తే మరింత ప్రయోజనం ఉంటుంది

ఉపాధ్యాయుల చొరవ ముఖ్యం

జాతీయ బాలల సైన్సుకాంగ్రెస్‌లో పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొనే ఉపాధ్యాయులే చొరవ తీసుకోవాలి. విద్యార్థులు సబ్జెక్టుల్లోని విషయాలతో పాటు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికిత సృజనాత్మకతతో పరిష్కారాలు చూపేలా నమూనాలు తయారు చేసేలా ప్రోత్సహించాలి.

- ఆర్‌వి. రమణ, జిల్లా సైన్సు అధికారి

పరిశోధనల ప్రాధాన్యం గుర్తించేలా..

పరిశోధనకు ఉన్న ప్రాధాన్యం గుర్తించేలా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని రూపొందించాలి. పర్యావరణాన్ని కాపాడటంలో విద్యార్థుల పాత్ర కీలకం. -

వి.పురుషోత్తం, ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా కో-ఆర్డినేటర్

నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలి

జిల్లా కలెక్టర్ హరినారాయణన్

గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరేలా పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. సోమవారం సాయంత్రం ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గహనిర్మాణశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంకా మ్యాపింగ్ మరియు రిజిస్ట్రేషన్ కానీ ఇళ్లస్థలాలకు సంబంధించి రెండు రోజులలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా బేస్మెంట్ స్థాయి కన్నా తక్కువ ఉన్న గహనిర్మాణాల పైన దృష్టి సారించాలని, వేగవంతంగా వాటిని బేస్మెంట్ స్థాయికి తీసుకురావాలని, బేస్మెంట్ స్థాయి నుంచి స్టేజి కన్వర్షన్ వేగంగా చేయాలని అన్నారు. మండలస్థాయిలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరేలా చూడాలని వారంవారం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరకపోతే గృహనిర్మాణాలను ఎలా పూర్తిచేస్తారని అన్నారు. వర్షాలు ప్రస్తుతం ఆగిపోయాయని స్టేజి కన్వర్షన్ బిబిఎల్ స్థాయిలో ఉన్న గహ నిర్మాణాలపై దష్టి పెట్టి వేగంగా పూర్తిచేయాలని అన్నారు. అధికారులు ఎక్కడ ఇసుక సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎంచుకున్న టార్గెట్లలో తక్కువ లక్ష్యాలను సాధించిన మండల అధికారులను అందుకు తగిన కారణాలను ప్రశ్నించారు. అదేవిధంగా సిమెంట్ ఇతర మండలాల నుంచి తీసుకొని ఇళ్లనిర్మాణాలు వేగవంతం చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ట్రైనీకలెక్టర్ మేఘ స్వరూప్, హౌసింగ్ పిడి పద్మనాభం పాల్గొన్నారు.

స్పందనకు 171 అర్జీలు

స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో మొత్తం 171 అర్జీలు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 123, సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డు శాఖకు 9, వైద్య మరియు ఆరోగ్యశాఖ 3, హౌసింగ్‌శాఖ 2, సంక్షేమ శాఖ 9, పంచాయత్ రాజ్ శాఖకు 4, ఇతరులు 21, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు జిల్లా కలెక్టర్, జెసి, ట్రైనీకలెక్టర్, డిఆర్‌ఓకి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలుగైకొని పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

స్పందన కార్యక్రమంలో 12 వినతులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో 12వినతులు అందినట్లు నగర సహాయ కమిషనర్ గోవర్ధన్ తెలిపారు. నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో అందిన వినతులను సకాలంలో విచారించి పరిష్కరించాలని శాఖాధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రణాళిక విభాగం-7, ప్రజారోగ్య విభాగం-2, రెవెన్యూ -1, ఇంజనీరింగ్ -1, ప్రధాన కార్యాలయం ఒక్కొక్కటి చొప్పున వినతులు అందాయి. ఈకార్యక్రమంలో ఎంఈ ధనలక్ష్మీ, మేనేజర్ ఉమా మహేశ్వర రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జెడ్‌పిలో స్పందన

విద్యాశాఖ అధికారులతో సమీక్షిస్తున్న జడ్పీ చైర్మన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సోమవారం జిల్లాపరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, సీఈఓ ప్రభాకర్ రెడ్డి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించారు. కేవిబి పురం ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న జనార్ధన్ ఫోర్జరీ సంతకాలపై ఆయన కుటుంబ సభ్యులు జడ్పీ చైర్మన్‌ను కలిసి న్యాయం చేయాల్సిందిగా కోరారు. విచారణ జరుగుతోందని రిపోర్టు వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పి చైర్మన్ తెలిపారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగము ద్వారా చేపడుతున్న అభివద్ధి పనులపై పిఆర్ ఇఇ చంద్రశేఖర్ రెడ్డి, పిఐయు ఇఇ రమణయ్యతో సమీక్ష నిర్వహించారు. అనంతరం పెండింగ్‌లో వున్న పనులను త్వరితగతిన పూర్తి చేయవలయునని కోరిన జడ్పీ చైర్మన్ ఆదేశించారు. విద్యాశాఖ ద్వారా అన్ని స్కూల్స్‌లో అమలవుతున్న మధ్యాహ్నభోజన పథకం అమలు, లోటుపాట్లుపై డివై డీఈఓ చంద్రశేఖర్, జిల్లా సైన్స్ అధికారి రమణ, ఏపీసిఓఎస్‌టి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మోహన్‌రావు, అకడమిక్ కోఆర్డినేటర్ వి.పురుషోత్తం సమీక్ష నిర్వహించి, స్కూల్స్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని ఆదేశించారు.

డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు

సుడాన్‌కు చెందిన వ్యక్తితో పాటు ఐదుగురి అరెస్టు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: యువకులను డ్రగ్స్‌కు బానిసలుగా చేసి, చిత్తూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో భారీఎత్తున ఎండిఎంఏ (మెథాంఫేటమిన్) అనే డ్రగ్స్ అమ్ముతున్న ముఠాకు చెందిన సూడాన్ దేశస్తుడితో పాటు ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.2లక్షలు విలువ గల 34గ్రాముల డ్రగ్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విలేకర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు కొంతమంది వ్యక్తులు చిత్తూరు టౌన్, ఇరువారం జంక్షన్ సమీపంలోని బాలత్రిపుర సుందరి దేవస్థానం వద్ద డ్రగ్స్ అమ్ముతున్నారని చిత్తూరు టూటౌన్ ఇన్స్పెక్టర్‌కు అందిన రహస్య సమాచారం మేరకు టూటౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, తహశీల్దారు సమాచారం తెలిపి, తహశీల్దారు, ఇద్దరు రెవెన్యూ సిబ్బందితో కలిసి డ్రగ్స్ అమ్మడం కోసం పంచుకుంటున్న ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నించారు. వారిలో ఇద్దరు వ్యక్తులు పారిపోగా ఆరుగురిని అరెస్టు చేశారు. వారిలో చిత్తూరుకు చెందిన సిరాజ్, సురేష్, జయశంకర్, ప్రతాప్, తేజకుమార్ సుడాన్ దేశస్థుడు అహ్మద్ ఉమర్ అహ్మద్ సయ్యద్ ఉన్నారు. వారి నుండి రూ.2,00,000లు విలువ గల మొత్తం సుమారు 34 గ్రాముల ఎండిఎంఏ (మెథాంఫేటమిన్) అను సైకోట్రోపిక్ పదార్థాల మందులుని స్వాధీనం చేసుకున్నారు. తప్పించుకు పారిపోయిన చిత్తూరు నగరానికి చెందిన వెంకటేష్, మురళీల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

డ్రగ్స్ ముఠా సభ్యుల అరెస్టును చూపుతున్న జిల్లా ఎస్పీ

డ్రగ్స్ ముఠాతో చిత్తూరు వాసులకు లింకు

చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం, అరగొండకు చెందిన కె.సిరాజ్ అను వ్యక్తి బెంగళూరులో పనిచేస్తూ ఉండగా, బెంగళూరు సిటీ, బిటిఎం లేవుట్ ప్రాంతంలో సూడాన్ దేశానికి చెందిన అహమద్ ఒమర్ అహమద్ సయీద్ ఏ షాలూఫా అను వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇతనికి డ్రగ్స్ వాడే అలవాటు ఉన్నందున అతను ఎండిఎంఏ (మెథాంఫేటమిన్) డ్రగ్స్ వ్యాపారం చేస్తూ ఉన్నందున, అతని ద్వారా డ్రగ్స్ వాడే అలవాట్లు నేర్చుకొని, అతని నుండి డ్రగ్స్ కొనుక్కొని బెంగళూరులో అమ్ముకుంటూ అక్రమంగా డబ్బులు సంపాదించేవాడు. తరువాత సిరాజ్ చిత్తూరుటౌన్‌కి చెందిన సురేష్, ప్రతాప్, తేజకుమార్, వెంకటేష్, వెంకి మార్లీ, జయశంకర్, మోహన్, సంతోష్, మురళీలతో పరిచయాలు ఏర్పరచుకోవడం జరిగింది. ఆపరిచయంలో భాగంగా సిరాజ్ వారితో డ్రగ్స్ వ్యాపారం గురించి చెబుతూ ప్రస్తుతం యువకులు ఎక్కువగా డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారని, డ్రగ్స్ వాడడం వలన శరీరం యాక్టీవ్‌గా ఉంటుందని, ఏదో తెలియని ఎనర్జీ వస్తుందనీ, శరీర బరువు కూడా తగ్గే అవకాశం ఉందని, ఇప్పుడు చాలా మంది సెలబ్రిటీలు కూడా డ్రగ్స్ వాడుతున్నారని చెప్పాడు. సిరాజ్ ఎవరికీ అనుమానం రాకుండా అహమద్ ఒమర్ అహమద్ సయీద్ ఏ షాలూఫా ద్వారా డ్రగ్స్ తెప్పించుకుని పై వారికి పంచి పెట్టి చిత్తూరు పట్టణంలోని వేరువేరు ప్రాంతాలలో పై వారి ద్వారా డ్రగ్స్ అమ్మించి అక్రమంగా డబ్బులు సంపాదిస్తుండే వారు. అదేవిధంగా ఆదివారం 6వ తేదీ అహమద్ ఒమర్ అహమద్ సయీద్ ఏ షాలూఫాను సిరాజ్, పైవారందరూ డ్రగ్స్ తీసుకొని చిత్తూరుకి రమ్మని చెప్పడంతో సదరు అహమద్ ఒమర్ అహమద్ సయీద్ ఏ షాలూఫా చిత్తూరు టౌన్ ఇరువారం జంక్షన్ వద్ద గల బాలత్రిపుర సుందరి దేవస్థానం వద్దపై వారందరూ కలసి డ్రగ్స్ అమ్మడానికి పంచుకుంటూ మాట్లాడుకుంటూ ఉండగా, వారిలో 6 మందిని పట్టుకోగా, మిగిలిన ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న ఇద్దర్ను డ్రగ్స్ ముఠా వ్యక్తుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.



నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్

అక్టోబర్ విప్లవం ప్రపంచానికి దిక్సూచి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 105 సంవత్సరాల క్రితం జరిగిన గొప్ప అక్టోబర్ సోషలిస్టు విప్లవం, ఒక శతాబ్దం క్రితం ఏర్పడిన సోవియట్ యూనియన్ ప్రపంచ చరిత్ర గతినే మార్చివేశాయి. నవంబర్ 7న ప్రారంభమైన అక్టోబర్ విప్లవం నూతన సమాజానికి నాంది పలికిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు తెలిపారు. సోమవారం సిపిఎం కార్యాలయంలో అక్టోబర్ విప్లవంపై సమావేశం సురేంద్రన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ విప్లవం వలన సోవియట్ యూనియన్‌లో పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, అనారోగ్యం మొదలైనవి అతితక్కువ వ్యవధిలో నిర్మూలింప బడ్డాయని తెలిపారు. అదే సమయంలో సైన్స్ అభివృంద్ధి విషయంలో భారీ ప్రగతిని సాధించిందని, అంతేగాక అత్యంత సంపన్నమైన, అత్యంత అభివద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశమైన అమెరికాతో పోటీ పడేలా సోవియట్ యూనియన్ ఎదిగిందని పేర్కొన్నారు. మత విభజన సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్న ఆర్ఎస్ఎస్ నేతత్వంలో పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ హయాంలో మనం అభివద్ధికి ఆమడ దూరంలో ఉన్నామన్నారు. అంతేగాక ఎంతో కష్టపడి సాధించుకున్న హక్కుల మీద, ప్రజల ప్రయోజనాలపైన దాడి జరుగు తున్నదన్నారు. బ్రిటిష్ పాలనను తలపించే పరిస్థితులకు ప్రజలు నెట్టివేయబడుతున్నారని పేర్కొన్నారు. అక్టోబర్ విప్లవాన్ని స్మరించుకోవడం, అది సాధించిన ఘనవిజయాలను గుర్తుచేసుకోవడం మొక్కుబడి కార్యక్రమంగా పరిగణించరాదన్నారు. సామాన్య ప్రజలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, శ్రామిక వర్గాల ద్వారానే మన సమాజం సంపద సష్టించ బడిందని, శ్రమ దోపిడీ చేసే పెట్టుబడిదారీ వ్యవస్థ వలన ఇబ్బంది పడుతున్న వీరంతా ఉమ్మడి పోరాటాల ద్వారానే ఈ విధానాలను తిప్పికొట్టి ప్రత్యామ్నాయ విధానాలను తీసుకు రాగలరని తెలిపారు. వ్యవస్థాగత సంక్షోభంలో ఉన్న దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థను మార్చాల్సిన అవసరం గురించి కార్మికులు, కర్షకులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కర్తవ్య సాధనకు ఐక్య పోరాటాలను ముందుకు తీసుకువెళ్ళే విధంగా అక్టోబర్ మహా విప్లవం స్ఫూర్తితో కార్మిక వర్గాన్ని సిద్ధం చేయాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి పి.చైతన్య, సీనియర్ నాయకులు చల్లా వెంకటయ్య పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

అరికట్టేందుకు అవగాహన కల్పించండి : ఆర్డీవో రేణుక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎట్టి పరిస్థితులలోనూ గర్భస్థ పిండ లింగనిర్ధారణ, గర్భస్రావం చేయడం చట్టరీత్యా నేరమని చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రేణుక అన్నారు. అంతేకాకుండా అటువంటి గర్భస్రావం చేయించుకునే వారికి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉంటాయని దీని గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, అటువంటి చర్యలు చేపట్టే వారి మీద కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సోమవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పిసిపిఎన్‌డిటి కార్యక్రమంపై డివిజనల్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రవిరాజు, డెమో అధికారులు జయరాముడు కష్ణారెడ్డి ఎన్జీవోలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఇంకా కొంతమంది లింగ నిర్ధారణ, గర్భస్రావం కోసంపలువురు ఆర్ఎంపీలను ఆశ్రయించి చేయించుకుంటున్నారని ఫలితంగా అనారోగ్య సమస్యలతో పాటు ప్రాణాల మీదికి కోరితెచ్చుకుంటున్నారన్నారు. ఈ పరిస్థితి నుంచి వారిని బయటకు తీసుకు రావాలంటే మొదట క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఇతర ప్రాంతాల నుంచి కొంతమంది రావడం జరుగుతొందని వారిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ జిల్లాలో 22 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని అవసరమైనప్పుడు మినహా మిగతా పరిస్థితులలో స్కానింగ్ చేసుకోవడానికి అనుమతించకూడదని ఇటువంటి స్కానింగ్ చేయించుకోవాలంటే డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా ఉండాలని, ఎటువంటి పరిస్థితి లోను శిశువు అభివద్ధి చెప్పాలి కానీ లింగ నిర్ధారణ చేయకూడదని, అబార్షన్ చేసుకోవాలని ఎవరైనా వస్తే ఎటువంటి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని అన్నారు. డెమో అధికారి జయరాముడు మాట్లాడుతూ జిల్లాలోకి వివిధ రాష్ట్రాల నుంచి మాత్రలు రావడం జరుగుతుందని కమిటీ నిర్ణయంతో డ్రగ్ ఇన్స్పెక్టర్లు అటువంటి మాత్రలు అమ్మే దుకాణాలపై నిఘా ఉంచాలని కోరడం జరుగుతుందన్నారు. రానున్న రోజులలో ఈ స్కానింగ్ కేంద్రాలను తనిఖీలు చేయాలని అదేవిధంగా కళాశాలలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో పోలీసుల సహకారంతో అవగాహన కల్పించాలన్నారు.

పిసిపిఎన్‌డిటి సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రేణుక

సమస్యలకు పరిష్కార వేదిక 'స్పందన '

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి రిషాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్‌పి, ఎస్పీ అడ్మిన్ జగదీష్ కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరిత గతిన విచారణ జరిపి ఫిర్యాదు దారులకి న్యాయం చేయాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 29 ఫిర్యాదులు అందాగా వాటిలో ఫోర్జరీ 1, కుటుంబ తగాదాలు 4, చీటింగ్ 3, బాడీలి ఆఫెన్స్ 1, వేధింపులు 5, ఆస్తి తగాదాలు 14, పోలీస్‌సేవలు 1 ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఐఎంటిఓ మధు పాల్గొన్నారు.

నాడు- నేడు పనులు సకాలంలో పూర్తిచేయండి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

నాడు- నేడు పనులను వేగవంతంచేసి సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులు దానిపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారం వారం పనులలో వేగవంతం చేయించాలని కేవలం పనులు వేగవంతం మీదనే అధికారులు దష్టి పెట్టాలన్నారు. ఎంపీడీవోలు వారి మండలాలలోని పోలీసులు ఇతర అధికారులతో మాట్లాడి ఇసుక సమస్య లేకుండా చూడాలన్నారు. పనులు వేగవంతం చేయాలని అంటూ జిల్లా కలెక్టర్ నిర్మాణాలలో వెనుకబడిన మండలాల అధికారులతో చర్చించారు. ఈ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అదేవిధంగా ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పనులను పూర్తిచేసే బాధ్యత అందరూ అధికారులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో చిత్తూరు నుంచి జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, ఎస్-ఎస్ ఏ ఏపీసి వెంకటరమణారెడ్డి, విజయేంద్ర ప్రసాద్, విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు లు పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వండి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆరవ రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడలకు సంబంధించి ఉద్యోగులకు అనుమతి ఇవ్వాలని సోమవారం జిల్లా కలెక్టర్ హరి నారాయణన్‌ను కలసి వినతిపత్రం ఇచ్చినట్లు జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అమర్నాథ్ తెలిపారు. 6వ రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడలు గుంటూరులోని ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీలో నిర్వహించడం జరుగుతుందని ఈక్రీడలకు సంబంధించి జిల్లాలో పలు క్రీడాకారులు వెళ్లడం జరుగుతుందని ఇందుకు అనుమతి ఇవ్వాలంటూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు.

విద్యార్థికి డీవైఈవో పరామర్శ

విద్యార్థిని పరామర్శిస్తున్న డీవైఈవో చంద్రశేఖర్

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో హ్యాండ్ రైటింగ్ సక్రమంగా లేదని ఏడో తరగతి విద్యార్థి హరీష్‌ను ఉపాధ్యాయుడు శివ చితక బాదడంతో భుజం నొప్పితో బాధ పడ్డాడు. సమాచారం అందుకున్న డీవైఈవో చంద్రశేఖర్ సోమవారం పాఠశాల కు వెళ్లి పరామర్శించారు. విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. అనంతరం యాజమాన్యంతో విచారించారు. ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యార్థి వైద్య ఖర్చులు పాఠశాల యాజమాన్యం భరిస్తుందని, ఉపాధ్యాయుడిని విధుల నుంచి తొలగించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి లీలారాణి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్సీ భరత్

ప్రజాశక్తి-గుడిపల్లి: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని.. వైసీపీ ప్రభుత్వంలోనే అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. సోమవారం గుడిపల్లి మండలం పి.బి.వాడ గ్రామ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ఇందులో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వారి సమస్యలను ఎమ్మెల్సీ దష్టికి తీసుకురావడంతో అక్కడికక్కడే అధికారులకు తెలియజేసి పరిష్కారం చేయించారు. ఎంపీపీ వరలక్ష్మి గోపి, జడ్పీటీసీ కష్ణమూర్తి, మండల కో కన్వీనర్ రామ్మూర్తి, సర్పంచులు అమర్‌రాజ్, దేవప్ప నాయుడు, రవి, గోవిందప్ప, మాజీ సింగల్ విండో ఛైర్మన్ నాగభూషణం, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, ఎంపీటీసీలు వెంకటేశు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

ఆలయాభివృద్ధికి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం: జడ్పీ ఛైర్మన్

జెడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులును సన్మానిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: కోగిలేరు సమీపంలో వెలసిన శ్రీ జలకంఠేశ్వర స్వామి ఆలయానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని, ఆలయ అభివద్ధికి సహకరిస్తామని జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం జలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని సర్పంచ్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు, గ్రామస్థులు ఆలయానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఆయన ఉపాధిహామీ పథకం ద్వారా తాత్కాలికంగా రోడ్డుకు ఇరువైపులా మట్టి పనులు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. జలకంఠేశ్వర ఆలయానికి శాశ్వత పరిష్కారంగా సీసీ రోడ్డు సౌకర్యం కల్పించడానికి జిల్లా పరిషత్ నిధులు మూడు విడతలుగా మంజూరు చేసి రోడ్డు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మొదటగా కోగిలేరు గ్రామం నుంచి యానాది కాలనీ వరకు 500 మీటర్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పీఆర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఛైర్మన్ శ్రీనివాసులును సర్పంచ్, ఆలయ ధర్మకర్తలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు శంకరప్ప, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, తమ్మిరెడ్డి, సర్పంచులు రమేష్‌బాబు, మురళి, స్వర్ణమ్మ, భార్గవ్, ఎంపీటీసీలు పరందామ, చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గణపతి, ఆలయ ధర్మకర్తలు శివారెడ్డి, వెంకటరెడ్డి, నాయకులు వెంకటరత్నం, శివశంకర్ రెడ్డి, గౌతంరెడ్డి, సుబ్రమణ్యం, ఈశ్వర్, ప్రకాష్, పథ్వీ, కిట్టన్న తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు వేగవంతం : ఎంపీపీ

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు-నేడు పనులను శర వేగంగా పూర్తి చేయాలని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. సోమవారం మండల విద్యాశాఖాధికారి విజయకుమార్‌తో కలిసి డీఎంపురం ఉన్నత పాఠశాలలో నిర్మాణం చేపడుతున్న ఆదనపు గదుల నిర్మాణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో రెండో విడత నాడు-నేడు పనులు 21 పాఠశాలలకు మంజూరు కావడం జరిగిందన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని.. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల దష్టికి తీసుకెళ్లి ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యసించేలా చూడాలన్నారు. పదో తరగతిలో ఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న డీఎం పురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నమశ్శివాయను అభినందించారు. మండలంలోని ఉన్నత పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా చూడాలని కోరారు. ఎంపీపీ వెంట ఎంపీడీవో మోహన మురళీ, ధనశేఖర్ వర్మ, ఉపాధ్యాయులు తిరుమలరాజు, సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

నాడు - నేడు పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ లతా బాలాజీ

దుండగులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మండల మాల మహానాడు, ప్రజాసంఘాల నాయకులు మంజునాథ్, తిప్పన్న రాష్ట్ర ప్రభుత్వాలను సోమవారం డిమాండు చేశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రేవలపల్లి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని పడగొట్టిన రాఘవరెడ్డిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు అమరనారాయణ, వెంకటేష్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, తిరువలప్ప తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడి మృతికి ఎమ్మెల్యే నివాళులు

మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: అప్పినపల్లి గ్రామంలో వైసీపీ సీనియర్ నేత మునిరత్నంరెడ్డి పార్థీవదేహానికి సోమవారం పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలో వైసీపీలో అంకితభావంతో పనిచేశారని తెలిపారు. అలాగే రాష్ట్ర వైకాపా కార్యదర్శి, మాజీ ఎంపీపీ ఆర్.విజయ భాస్కర్ రెడ్డి మతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండల కన్వీనర్ బాగరెడ్డి ,పలమనేరు మార్కెటింగ్ మాజీ ఛైర్మన్ ప్రహల్లాద, వైసీపీ జిల్లాకార్యదర్శి తమ్మిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి-పలమనేరు: రాష్ట్రంలోని వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని సోమవారం పలమనేరు నియోజవర్గ వడ్డెర సంఘం జేపీసీ కమిటీ ఆధ్వర్యంలో పలమనేరు తహసీల్దారు కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా ఇంతవరకు విద్యా, ఉద్యోగ, రాజకీయం పరంగా ఎలాంటి గుర్తింపు లేక బిసి-ఎ జాబితాలో కొనసాగిస్తున్నారని వాపోయారు. రాబోయే రోజుల్లో పాలకుల మోసపూరిత విధానానికి వ్యతిరేకంగా వడ్డెరలు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో దేరంగుల సుబ్రహ్మణ్యం, స్వతంత్ర బాబు, నాగరాజు, హరికష్ణ చెన్నప్ప, తులసి, ప్రసాద్, జగదీశ్వర్, వెంకటప్ప, మొగులప్ప, శ్యామ్, రమణ, రామకష్ణ, జానకి రామయ్య, మొదలగు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట వడ్డెర సంఘం నాయకుల నిరసన

ఆరోగ్యంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఆరోగ్యంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అపోలో ఆరోగ్య ఉపన్యాసకురాలు మరియు రాణి అన్నారు. సోమవారం పీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అరగొండ అపోలో నర్సింగ్ కళాశాల వారిచే ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని.. అతివేగం ప్రమాదకరమని సూచించారు. కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్ మురళీకష్ణ , అధ్యాపకులు హసీనా, రవి, శ్రీనివాసులు, అపోలో నర్సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ వడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి కేశవపిళ్లై సోమవారం తనిఖీ చేశారు. నాడు- నేడు పనులను వేగవంతం చేయాలని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించి రుచికరంగా విద్యార్థులకు వండి పెట్టాలని సూచనలను అందించారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు.

నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న ఎంఈవో కేశవ పిళ్లై

విద్యార్థులకు వైద్య సేవలు

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆవులపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పిల్లలకు సోమవారం వైద్యాధికారిణి రమ్యశ్రీ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు వారికి పలు సూచనలు చేశారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలని.. చేతులు శుభ్రంగా కడుక్కొన్న తర్వాతే ఆహారాన్ని తినాలన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అనంతరం పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే కందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తమ్మినాయనపల్లి గ్రామంలో వైద్యాధికారిణి నీలిమ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించి పలువురికి వైద్యం అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశైలం బోర్డు తీరుపై మంత్రి రోజా అసహనం

ప్రజాశక్తి-నగరి: రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె రోజా శ్రీశైలం క్షేత్రానికి చేరుకొని దర్శనార్థం వేచియున్నా.. శ్రీశైలం బోర్డు ఛైర్మ న్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి ప్రోటోకాల్ మేరకు ఆహ్వానించకపోవడంపై శ్రీశైలం బోర్డు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి అయిన తనను ప్రోటోకాల్ మేరకు ఆలయ బోర్డు ఛైర్మన్ ఆహ్వానించాల్సి ఉన్నా.. నియోజకవర్గంలో తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్న కేజే కుమార్ వర్గంలో చక్రపాణి రెడ్డి కీలక పాత్ర పోషిస్తూ ప్రోటోకాల్ పాటించకుండా అవమాన పరిచారన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దష్టికి, వైసీపీ ప్రివిలేజ్ కమిటీ దష్టికి తీసుకెళ్లి శ్రీశైలం బోర్డు నుంచి వివరణ కోరనున్నట్లు మంత్రి ఈవో లవన్నకు తెలిపినట్లు సమాచారం.

క్రైం న్యూస్

హత్య కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని సోగడబల్ల గ్రామంలో శుక్రవారం జరిగిన మహిళ హత్య కేసులో నిందుతుండిని పోలీసులు అరెస్టు చేసి సోమవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెంగుబల్ల పంచాయతీ, సొగడబళ్ళ గ్రామమునకు చెందిన మృతురాలు బి.సర్పున్ (63) ప్రస్తుతం అనికెర క్రాస్‌లో బాడుగ ఇంట్లో ఒంటరిగా నివాసం ఉంటోంది. అనికెర క్రాస్‌లో మురుగేష్ చికెన్‌షాపులో కూలి పనిచేసుకుంటూ జీవిస్తోంది. ఈమెకు నలుగురు కుమార్తెలు. కుమారులు లేరు. నేరస్థుడు బి.షబ్బీర్‌కి మృతురాలు సర్పునాబీ పిన్ని. షబ్బీర్ తాత సాబు సాహెబ్ ఆస్తిని తన బిడ్డలకు భాగపరిష్కారములు ఇచ్చిన తరువాత తన వద్ద మిగిలిన కొంత ఆస్తి ఎ.1.20లను నేరస్తుడు షబ్బీర్‌కు గిఫ్ట్‌గా రాసిచ్చినాడు. షబ్బీర్ పిన్ని అయిన సర్పునా బీ సదరు ఆస్తి ఎ.1.20లో తనకు వాటా ఇవ్వాలని, సదరు విషయంగా నేరస్థుడు షబ్బీర్, సర్ఫునాబీ కుటుంబీకులకు మధ్య సుమారు 11 సంవత్సరాల క్రితం గొడవలు జరిగాయి. అప్పటి నుండి నేరస్తుడు షబ్బీర్ తండ్రి బాబాసాహెబ్ కనబడకుండా పోయాడు. అప్పటి నుండి వీరిరువురి మధ్య ఎలాంటి గొడవలు లేవు. అయితే ఈనెల 2వ తేదీ బుధవారం షబ్బీర్ తన వ్యవసాయ భూమిలో కంపచెట్లను నరకుతుండగా, మృతురాలు సర్పునా బీ అక్కడకు వెళ్లి, సదరు భూమిలో తనకు వాటా ఉందని గొడవపడటంతో షబ్బీర్, తన పిన్ని అయిన సర్ఫునాబీ మెడపై, ముఖంపై మచ్చుకత్తితో నరకడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయినది. ఈ విషయంగా మృతురాలు మనుమడు ఆరిఫ్ ఇచ్చిన ఫిర్యాదు పైన రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేశారు. ఈసంఘటనపై చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌డిపిఓ పలమనేరు గంగయ్య పర్యవేక్షణలో కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వి.సూర్యమోహన్ రావు, రాళ్ళబూదుగూరు పోలీస్‌స్టేషన్ మునిస్వామి, సిబ్బంది బృందంగా ఏర్పడి నేరస్తుడు బి.షబ్బీర్‌ని అరెస్ట్ చేశారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గంగాధనెల్లూరు: మండలంలోని ఎన్.లక్ష్మిరెడ్డిపల్లె దళితవాడకు సమీపంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపిన మేరకు గంగాధ నెల్లూరు మండలం నెల్లేపల్లె పంచాయతీ ఎన్.లక్ష్మిరెడ్డిపల్లె దళిత వాడకు సమీపంలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో సిబ్బందితో కలిసి ఎస్ఐ పేకాటస్థావరంపై దాడి చేయగా పేకాట ఆడుతున్న వ్యక్తుల్లో కొత్తపల్లి మిట్టకు చెందిన మధు, జక్కిదొనకు చెందిన లోకేష్‌లను అరెస్ట్ చేశారు. అదేవిధంగా ఈ దాడిలో ఓద్విచక్ర వాహనం, నగదు రూ. 13,500లను స్వాధీనం చేసుకోగా 8మంది వ్యక్తులు పరారయ్యారని ఎస్ఐ చెప్పారు.

గ్యాస్ సిలిండర్ పేలిన

కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- రామకుప్పం: మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ లింగాపురం గ్రామానికి చెందిన రాజగోపాల్ ఇంట్లో శనివారం వంటగ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం అయింది. ఈ మేరకు చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్, ప్రజాప్రతినితో కలిసి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఇల్లు నిర్మాణానికి మంజూరు చేసేందుకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. గ్యాస్ ఏజెన్సీ వద్ద ప్రమాద బీమా వర్తింపు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాబు రెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్‌రెడ్డి, సర్పంచులు రాజగోపాల్, మురళి, సీరియల్ నేత రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, నేతలు జనార్ధన్ రెడ్డి, గిరి, శ్రీనివాసులు, పలువురు ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ప్రభుత్వ భూములను పరిరక్షించండి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ చిత్తూరు కలెక్టరేట్ ఎదుట సోమవారం పచ్చికాపల్లం పంచాయతీ పెద్ద పోటుజేను గ్రామస్థులు నిరసన తెలిపారు. గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమిని, శ్మశాన వాటికను కొందరు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని.. రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడి అందరికీ న్యాయం చేయాలని కోరారు. పలుమార్లు మండల రెవెన్యూ అధికారులకు విన్నవించినా స్పందించలేదని వాపోయారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్ మాయం

ప్రజాశక్తి-పులిచెర్ల: క్యాన్సర్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని .. ముందస్తు జాగ్రత్తలతో రోగాన్ని తగ్గించవచ్చని ప్రభుత్వ వైద్యాధికారిణి జానకీరావు తెలిపారు. కల్లూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో సోమవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి జానకీరావు మాట్లాడుతూ గ్రామాల్లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రజల్లో భయాందోళన లేకుండా సిబ్బంది చూడాలన్నారు. ప్రధానంగా మహిళల్లో వచ్చే బ్రెస్ట్‌క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ల గురించి వివరించారు. ఊబకాయం, సరైన వ్యాయామం లేకపోవడం, మద్యం సేవించడం, దూమపానం వంటి అలవాట్ల తో క్యాన్సర్ వ్యాధి వస్తుందని పేర్కొన్నారు. వైద్యాధికారులు కుముదవల్లి, హరిప్రియ, ఏ ఎన్ ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-పలమనేరు: మున్సిపల్ పరిధిలోని గంటావూరు కాలనీలో రూ.6 లక్షలతో అంగనవాడీ భవనం నిర్మాణానికి సోమవారం మున్సిపల్ ఛైర్మన్ పవిత్ర మురళీకష్ణ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ , ఎంఈవో లీలారాణి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకష్ణ, వైసీపీ పట్టణ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్ ,కౌన్సిలర్ షర్మిల, నాయకులు మున్నాతో పాటు ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీకి భూమి పరిశీలన

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల గ్రామ పంచాయతీలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి కృషితో జగనన్న కాలనీ లేఅవుట్లను రొంపిచెర్ల సబ్ స్టేషన్ దగ్గర భూమిని పరిశీలించడం జరిగిందని సర్పంచ్ ఇబ్రహీంఖాన్ తెలిపారు. అదేవిధంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు విద్యుత్ పోల్స్ లక్ష్మీనారాయణ కాలనీలో మంజూరైన విద్యుత్ పోల్స్ వేయుటకు స్థలం పరిశీలన జరిగిందన్నారు. తహసీల్దార్ మురాష వలి, ఎలక్ట్రికల్ ఏఈ రాంప్రసాద్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఖాదర్ బాషా, ఎంపీటీసీ షీరాజున్నిసా, వైఎస్సార్సీపీ నాయకులు లక్ష్మయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించండి

కలెక్టరేట్ ఎదుట గ్రీన్ అంబాసిడర్ల ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నెలల తరబడి గ్రీన్‌అంబాసిడర్లకు చెల్లించాల్సిన వేతనాలను చెల్లించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట గ్రీన్ అంబాసిడర్లు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ నాయకులు నాగరాజు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కింద కార్మికుల్ని అపాయింట్మెంట్ చేసుకొని 6 సంవత్సరాలు అవుతున్న కార్మికులకు ఎప్పటికీ పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించలేదన్నారు. అనేకసార్లు కార్మికుల అధికారులు తీసుకొచ్చిన సమస్య పరిష్కారం లేదని విమర్శించారు. అనేక సంక్షేమం పథకాలను ప్రవేశపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు గ్రామస్థాయిలో పరిశుభ్రం చేస్తూ ప్రజల్ని అనారోగ్యం బారిన పడకుండా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేస్తూ గ్రామాల్లో అన్నింటిని శుభ్రపరుస్తూ పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఈరోజు 15ఫైనాన్స్ ద్వారా కార్మికులకు జీతాలు చెల్లిస్తామని చెప్తున్నప్పటికీ ఇంతవరకు అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోంది..!

మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు

ప్రజాశక్తి- రామకుప్పం: రాష్ట్రంలో ప్రజాస్వామ్యపాలన లేక రాజరికపాలన నడుస్తుందని అనుమానం వ్యక్తం అవుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, గతంలో 10 సంవత్సరాల ప్రతిపక్ష నేతగా ఉన్న ఆయన సొంత కుప్పం నియోజకవర్గ పర్యటనకు వస్తే సక్రమంగా రక్షణ కల్పించలేని పరిస్థితిలో ఉందన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్ ప్రకారం తీసుకుంటే పరిపాలన చేస్తున్న పార్టీకి, ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి రక్షణ కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలన్నారు. దీనికి భిన్నంగా రాష్ట్రంలో దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గానికి హంద్రీనీవా తాగునీరు సాధన కోసం రామకుప్పం నుండి శాంతిపురం గుడిపల్లి కుప్పం మండలాల వరకు శాంతియుతంగా పాదయాత్ర చేపటుతుంటే అడ్డుపడ్డారన్నారు. సీఎం మాటలు గారడీ మాటలుగా అభివర్ణించారు. మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి ఆంజనేయ రెడ్డి, మునిస్వామి, నేతలు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ సెప్టెంబర్ 28వ తేదీ అనారోగ్యంతో మృతి చెందిన హెూంగార్డు సంతోష్ కుటుంబ సభ్యులకు సోమవారం జిల్లా ఎస్పీ ప్రశాంత్ రెడ్డి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. పోలీసు మతుల కుటుంబాలకు పోలీసు శాఖ అన్ని విధాలుగా తోడ్పాటున అందిస్తూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ లక్ష్మీనారాయణ, హెూంగార్డు మురళీకృష్ణ పాల్గొన్నారు.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL FIRST CLASS MAGISTRATE : PUTTUR
O.S.NO. 8 OF 2021

Between :
Smt.K.Sandhya, W/o T. Lakshmanan,Kesiding at D.No.11-94, NGO's Colony Puttur Town & Mandal, Tirupati District, A.P. **...Plaintiff.**

AND

Sri B.Harikrishna Naik S/o Late B.Lakshmanan Naik @ B.L.Naik residing at Narayanapuram Thanda,vaniyala Post, Ramakuppam Mandal, Chittoor District, A.P. ...**Defendant**

SUIT SUMMONS TO THE DEFENDANT BY PUBLICATION

To,
Sri B.Harikrishna Naik S/ o Late B.. Lakshmanan Naik @ B.L.Naik residing at Narayanapuram Thanda, Naniyala Post, Ramakuppam Mandal, Chittoor District, A.P.

Sir,
Please take notice that the plaintiff has filed the above suit forthe recovery Rs.2,75,616/- and with costs and interest due on thepromissory note executed by the father of the defendant on14-04-2019 and your liable to pay the suit amount to the plaintift.The above suit is posted to 17-11-2022 tor your appearance.

Please take notice that your hereby directed to appear on the17-11-2022 at 10.30 AM. before this Honble court. If you tail toappear on that day either in person or through advocate otherwise the matter will be decided as exparte and next step will be ordered in the suit.

//This is order of this Hon'ble Court//

V.UDHAYAKUMAR,B.Com.,B.L.,
Advocate for Plaintiff
PUTTUR. Cell: 9000858936.